ప్రజాశక్తి

ఆదివారం 29 జూన్ 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-బాపట్ల

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని శాసనమండలి మాజీ సభ్యులు కేఎస్.లక్ష్మణరావు అన్నారు. ప్రోగ్రెస్ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో శనివారం నాడు పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన 'ఎమర్జెన్సీ.. నాడు-నేడు' అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి లక్ష్మణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ 1975 జూలై 25న ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటిస్తే ప్రస్తుతం కేంద్రంలో పాలకులు ఎమర్జెన్సీ విధించకుండానే భావప్రకటన స్వేచ్ఛను, పౌరహక్కుల్ని కాలరాస్తున్నారన్నారు. ప్రజల్లో చైతన్యం కల్పించే విధంగా రాజ్యాంగ విలువల్ని లక్ష్యాలను కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనుకోని రీతిలో దేశంలో ఎమర్జెన్సీ పరిస్థితులు లాంటివి ఎదురైతే రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న మతతత్వ బిజెపి విధానాలు ఎమర్జెన్సీ కంటే ఘోరమైన చర్యలను తలపిస్తున్నాయన్నారు. కేంద్రంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో మోడీని ▶ 3లో

దిగుబడి తగ్గి..ధర పెరిగి..

- ఉప్పు రైతుపై వాతావరణం దెబ్బ
- బస్తా రూ.350కు పెరిగిన వైనం
- పూర్తిస్థాయిలో దిగుబడి లేక రైతుల అవస్థలు



కొటార్లలో తయారైన ఉప్పు



బయటకు తీసుకొస్తున్న కూలీలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

వాతావరణం రోజురోజుకీ మారుతుండటంతో ఏ పంట వేసినా రైతుకు దిగుబడులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దిగుబడి రాని సమయంలోనే ధరలు పెరిగిపోతున్నాయి. వాతావరణం అనుకూలించక, దిగుబడి రాక.. రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శింగరాయకొండ మండలం, పాకల, ఊళ్లపాలెం, బింగినపల్లి గ్రామాల్లో ఉప్పు కొటార్లు దాదాపు అధికారికంగా, అనధికారికంగా మొత్తం 2 వేల ఎకరాలకు పైగా ఇక్కడ సాగు చేస్తుంటారు. సముద్రం ఒడ్డున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన భూములలో ఈ ఉప్పును సాగు చేసి.. ఇక్కడ నుంచి అన్ని రాష్ట్రాలకు ఉప్పును సరఫరా చేస్తుంటారు. శింగరాయకొండ మండలంలో ప్రధానంగా ఊళ్ళపాలెం ఉప్పుకు మంచి డిమాండ్ ఉంది. ఊళ్లపాలెం గ్రామం నుంచి ఈ ఉప్పును చెన్నై, కేరళ, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్లో ఎక్కువ జిల్లాలకు రవాణా చేసి పంపుతుంటారు. ఈ ఉప్పు ఫ్యాక్టరీలకు వెళ్లి సాల్ట్‌గా మారడంతో పాటు ఈ ఉప్పు రొయ్యలు, చేపలు నిల్వ ఉండేందుకు ఉపయోగపడటంతో పాటు ఐస్ ఫ్యాక్టరీలకి సైతం అధికంగా ఇక్కడ నుంచి వెళ్తుంది. ప్రత్యేకంగా మంచి ఉప్పు ఇక్కడ దిగుబడి అవ్వడంతో ఆ ఉప్పును అన్ని రకాల సాల్ట్ కంపెనీ యాజమానులు తీసుకెళుతుంటారు. అలాంటి ఉప్పుకు ప్రసిద్ధిగాంచిన ఊళ్లపాలెంలో ఈ సంవత్సరం ఉప్పు రైతు పరిస్థితి దిగుబడి రాక ధరలు పెరిగి తలలు పట్టుకుంటున్నారు.

వాతావరణమే కేవలం దీనికి కారణమని ఉప్పు రైతులు చెబుతున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మంచి ఎండ వచ్చి సాయంత్రం సమయంలో ఒక్కసారిగా గాలులతో కూడిన వర్షం రావడంతో ఉదయం నుంచి తీసి కట్టలపై పోసుకున్న ఉప్పు తడిసి మళ్లీ కయ్యల్లోకి పోయే పరిస్థితి వచ్చిందంటున్నారు. ప్రతిరోజూ కూలీల ద్వారా మూడు గంటలకు రూ.400 ఇచ్చి మోత మోయించుకుంటున్నప్పటికీ ఆ కూలి డబ్బులు కూడా రాని పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా ఉప్పు కొటారులో కూలి పనులు చేస్తే రూ.1200 ఫిక్స్‌డ్ రేట్లు పెట్టడం ద్వారా ▶ 3లో



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

ఆటోను ఢీకొన్న కారు

- ఇద్దరు మృతి
- కాంట్రగుంటలో విషాదఛాయలు

3లో ▶



మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు

పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలి

- లోగ్రేడ్ పొగాకుకు రూ.20 వేలు చెల్లించాలి
- రైతుసంఘం జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వర్జీనియా పొగాకు ధరలు రోజురోజుకూ పడిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతుసంఘం డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం శనివారం నాడు ఒంగోలులోని ఎల్‌బిజి భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంతిబాబు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ పొగాకు కంపెనీలు లోగ్రేడ్ పొగాకును కొనుగోలు జరుపకుండా మేలు రకం పొగాకును మాత్రమే కొంటున్నాయని, ఈ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లోగ్రేడ్ పొగాకును తక్కువ రేటుకు కొనాలనే ఉద్దేశంతో కంపెనీలు తిరస్కరిస్తున్నాయని పేర్కొన్నారు. దీని వల్ల పొగాకు రైతులు బ్యారెన్‌కు రూ.ఐదు లక్షల నుంచి రూ.ఆరు లక్షలు నష్టపోతున్నారని తెలిపారు. కనుక వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. పొగాకు బోర్డు ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్రాల్లో పాల్గొని.. లోగ్రేడ్ పొగాకును వెంటనే క్వింటా రూ.20 వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఎస్టిసి, పొగాకు ఉత్పత్తి సమాఖ్య, ▶ 3లో



సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే బీఎన్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో శనివారం సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని 9 మందికి రూ.8,90,272 విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కొనగానివారిపాలెం సర్పంచ్, ఎంపీడీవో

చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని కొనగానివారిపాలెం, పి గుడిపాడు గ్రామాల్లో ఎంపీడీవో డి సురేష్‌బాబుతో కూడిన బృందం ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాలను శనివారం పరిశీలించారు. అనంతరం కొనగానివారిపాలెం గ్రామంలో ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్ని ఎంపీడీవో సురేష్‌బాబు పరిశీలించి అనంతరం మొక్కలు నాటారు. వర్మి తయారీపై ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో కొనగానివారిపాలెం సర్పంచ్ నాదెండ్ల మల్లయ్య, ఆయా గ్రామాల కార్యదర్శులు ఎం వెంకటేశ్వరరావు, జ్యోతి, గ్రామ నాయకులు చుండూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో బంగారు బాల్యం జిల్లా నోడల్ ఆఫీసర్ వారణాసి గిరిధర్‌శర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేపట్టాలని, విద్యార్థులకు అందిస్తున్న కిట్లు, తల్లికి వందనం మెగా పిటిఎం, బంగారు బాల్యం కార్యక్రమం తదితర అంశాలపై చేయవలసి విధులు, విధానాలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూరే వెంకటరామిరెడ్డి, ఎంఈఓ ఏ శివ కోటేశ్వరరావు, రాచర్ల జడ్పిహెచ్ఎస్ స్కూల్ హెడ్ మాస్టర్ బిఎల్ రామ్‌నాయక్, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గిద్దలూరు: గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని అంబవరం సబ్‌స్టేషన్ ఆర్డిఎస్ఎస్ పనుల కారణంగా ఈనెల 29 ఆదివారం నుంచి వచ్చే నెల 1వ తేదీ మంగళవారం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మూడు రోజులు అంబవరం గ్రామంలో ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



సిఐ ప్రభాకరరావు

యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దారవీడు, పెద్ద దోర్నాల మండలాల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు యర్రగొండపాలెం సిఐ పి ప్రభాకర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ సమస్యలను పరిశీలించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రధాన కూడళ్ల వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేసేలా చూస్తామన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి సహకరించాలన్నారు. కార్లు నడిపేవారు సీటు బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. సెల్‌ఫోన్‌లు మాట్లాడుతూ వాహనం నడుపుతున్నా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, రహదారులపై వాహనాలు అడ్డదిడ్డంగా నిలిపినా వారి వద్ద నుంచి అపరాధ రుసుం వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్పి ఆదేశాల మేరకు గంజాయి, అక్రమ మద్యం నియంత్రణకు చెక్‌పోస్టుల వద్ద, జాతీయ రహదారిపై నిఘా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. గంజాయి విషయంలో ఎవరైనా సమాచారం అందించవచ్చని తెలిపారు. వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు సహకరిస్తే గంజాయి, అక్రమ మద్యం రవాణా, విక్రయాలు అరికట్టడం సులువవుతుందని పేర్కొన్నారు.



రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర

సిమెంటు రోడ్డుకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-మర్రిపూడి

మర్రిపూడిలోని పృథులగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ సన్నిధిలో రూ.50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును శనివారం నాడు మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం కొండపై ఆలయంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, స్థానిక నాయకులతో కలసి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మర్రిపూడి నుంచి గుండ్లసముద్రం పంచాయతీ యానాది పాలెం వరకు రూ.8.5 కోట్లతో నిర్మించిన తారురోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రేగుల వీరనారాయణ, టి.వెంకట నరసింహం, చేరెడ్డి నర్సారెడ్డి, గొంటు హనుమారెడ్డి, లెక్కల భాస్కర్ చౌదరి, పంచాయతీరాజ్ డి.శ్రీధర్ రెడ్డి, దేవాదాయ శాఖ ఈవో నర్రా నారాయణరెడ్డి పాల్గొన్నారు.



చెట్టు నీడలో చదువుకుంటున్న విద్యార్థులు

చెట్టు నీడలో విద్యా బోధన

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

మండలంలోని డిజిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చెట్టు నీడలో విద్యాబోధన చేయాల్సిన పరిస్థితి నెలకొంది. డిజీ పేటలో జడ్పీహెచ్ఎస్‌కు స్వంత భవనం లేకపోవడంతో ప్రాథమిక పాఠశాలలోని 4 గదులలో జడ్పీహెచ్ఎస్‌ను, రెండు గదులలో ప్రాథమిక పాఠశాలను నిర్వహిస్తున్నారు. దాతల సహకారంతో మరో మూడు గదులు నిర్మించారు. అయినా గదులు సరిపోకపోవడంతో పాఠశాల ఆవరణలో ఉన్న చెట్టు నీడలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి జడ్పీహెచ్ఎస్‌కు స్వంత భవనం నిర్మించి చెట్టు నీడన చదువులకు ముగింపు పలకాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోంది..

(మొదటిపేజీ తరువాయి)

గద్దె దించే ఎమర్జెన్సీ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆనాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటిస్తే నేడు మోడీ వ్యవసాయం ఇతర రంగాలను సైతం కార్పొరేట్లకు అప్పజెప్పే ఎమర్జెన్సీని కొనసాగిస్తున్నారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలతో బిజెపి ప్రభుత్వ వైఖరి కారణంగా వ్యవసాయం చేయలేని పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ విధానాలను తిప్పి కొట్టేందుకు ప్రజలు కంకణబద్ధులు కావాలన్నారు. ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న మోడీని గద్దెదించే వరకు నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అభ్యుదయవాదులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతినెలా జరిగే ప్రోగ్రెసివ్ స్టడీ సర్కిల్ కార్యక్రమంలో ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జడ వినయ్ కుమార్ అధ్యక్షత వహించిన స్టడీ సర్కిల్లో విశ్రాంత అధ్యాపకులు కారుమంచి విజయ్ కుమార్, సిఐటియు నాయకులు కొండయ్య కె. శరత్ నూతలపాటి కోటేశ్వరరావు, కె. నాగేశ్వరరావు, వై. భాస్కరరావు పాల్గొన్నారు.

పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

మార్క్‌ఫెడ్ తదితర సంస్థల ద్వారా పొగాకును కొనుగోలు జరిపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షాన పొగాకు రైతులను ఐక్యం చేసి.. ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎస్.కె.మాబు, పెంట్యాల హనుమంతరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఊసా వెంకటేశ్వర్లు, పిల్లి తిప్పారెడ్డి, బెజవాడ శ్రీనివాసరావు, కొల్లూరు వెంకటేశ్వర్లు, కనపర్తి సుబ్బారావు, డి.తిరుపతిరెడ్డి, ముప్పరాజు బ్రహ్మయ్య, నెల్లూరు నరసింహారావు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న కారు

ఇద్దరు మృతి.. ఆరుగురికి గాయాలు

కాట్రగుంటలో విషాదఛాయలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల



నారాయణమ్మ (ఫైల్)

కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందగా ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల జంక్షన్ సమీపంలో ఒంగోలు-నంద్యాల జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. చీమ కుర్తి నుంచి నెమలిగుండ్ల రంగనాయక స్వామిని దర్శిం చుకునేందుకు ఇన్నోవా కారులో వెళుతుండగా కారు అదుపుతప్పి గొట్లగట్టు నుంచి పొదిలి వెళుతున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయా ణిస్తున్న కాట్రగుంటకు చెందిన మూడమంచు బాలయ్య (55) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలైన మోరా నారాయణమ్మ (54)ను మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. నారాయణమ్మ, ఈమె భర్త ఆదినారాయణలు ఒంగోలులో మనవరాలు పుట్టిన రోజు వేడుకలకు హాజరయ్యేందుకు



మృతి చెందిన బాలయ్య

ఆటోలో వెళ్తున్నారు. ఆదినారాయణకు తీవ్రగాయాలు అయ్యాయి. కుమ్మరి పల్లెకు చెందిన ఆటో డ్రైవర్ ఆలమూరీ చెన్నారావుకు కాలు విరిగి తీవ్రగాయాలు కావటంతో చెన్నారావును మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తీసుకు వెళ్తున్నట్టు బంధువులు తెలిపారు. ఇన్నోవా కారు డ్రైవర్‌కు, ముందు వరుసలో కూర్చున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. కాట్రగుంటకు చెందిన ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న కొనకనమిట్ల ఎస్ఐ జి.ప్రభాకర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

ప్రజాశక్తి-దర్శి : దర్శి ఆదర్శ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు నలుగురు ట్రిబుల్ ఐటీకి సెలెక్ట్ అయినట్లు ప్రిన్సిపల్ ఎస్‌కె.హసీనాబాను తెలిపారు. డి.రాఘవేంద్రరెడ్డి (నూజివీడు), కె.షాలిని (నూజివీడు), జి.లీసా ప్రజ్వలిత (ఒంగోలు), వి.హారిక (ఒంగోలు)లు ఎంపిక కాగా వీరిని ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది శనివారం అభినందించారు.

విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-సిఎస్‌పురం : విద్యారంగ అభివృద్ధికి ఏపీటీఎఫ్ ప్రత్యేక కృషి చేస్తోందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్.నాయబ్‌రసూల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిఎస్.పురం మండలంలో సభ్యత్వవిద్యా రంగ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏపీటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జెఎస్.ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి షేక్.నాయబ్‌రసూల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రామసుబ్బారావు, జి.రామక్రిష్ణ, చంద్రశేఖర్, బత్తుల రవీంద్ర, అడియారం సాయికుమార్, జి.పుల్లయ్య, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు గుర్తింపు కార్డులపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

తహశీల్దార్ టి.ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం రైతు గుర్తింపు కార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ.నిర్మల కుమారి, ఏవో టి.పూర్ణచంద్రరావు వ్యవసాయ సహాయకులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు అవగాహన కల్పించారు. కౌలు రైతు గుర్తింపు కార్డు ఉంటే అనేక ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు.

శీతల గిడ్డంగుల్లో బేళ్ల వివరాలు తెలియజేయాలి

ప్రజాశక్తి-కొండపి

శీతల గిడ్డంగుల్లో ఉన్న బేళ్ల వివరాలను తెలియపరచాలని వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ అన్నారు. శనివారం వేలం సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనధికారికంగా పొగాకును అమ్మరాదని సూచించారు. శనివారం నిర్వహించిన వేలంలో క్లస్టర్ పరిధిలోని ధర్మవరం, కోయవారిపాలెం, ముక్కోడిపాలెం, తాటాకులపాలెం, వెంకటకృష్ణాపురం గ్రామాలకు చెందిన రైతులు 1055 బేళ్లను వేలానికి తీసుకొని వచ్చారు. అందులో 808 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారుల వివిధ కారణాలతో 247 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ 280, కనిష్ట ధర కేజీ రూ 160 సరాసరి ధర కేజీ రూ 246.01గా నమోదయింది.

176 బేళ్లు తిరస్కరణ

టంగుటూరు : టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో 176 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. వేలం కేంద్రానికి చిరికూరపాడు, పంగులూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 976 బేళ్లను వేలానికి తీసుకురాగా, వాటిలో 800 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. 176 బేళ్ళను తిరస్కరించారు. పొగాకు అత్యధిక ధర కేజీ రూ.260, అత్యల్ప ధర రూ.160, సరాసరి ధర రూ.240.21 పైసలు పలికింది. వేలంలో మెత్తం 20 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

దిగుబడి తగ్గి.. ధర పెరిగి..

(మొదటిపేజీ తరువాయి)

ఉప్పు రైతుకు మిగిలేది ఏమీ లేదంటున్నారు. దీనిలోనే కౌలుకు తీసుకున్న రైతు పరిస్థితి ఇంకా ధరలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో దిగుబడి రాలేదని చెబుతున్నారు. ఒక బస్తా 80 కేజీలు చొప్పున వేస్తే ఆ బస్తా ప్రస్తుతం 350 రూపాయలు ఉందని, ఉప్పు ధర అధికంగా ఉన్నప్పటికీ దిగుబడి చూస్తే పూర్తి స్థాయిలో రాలేదని అంటున్నారు. కేవలం వాతావరణం అనుకూలించకపోవడం ద్వారా ఎకరాకు 800 బస్తాలు వచ్చే ఉప్పు ఈ సంవత్సరం ప్రస్తుత ఈ సీజన్లో కేవలం 400 బస్తాలు కూడా రాలేదని రైతు గగ్గోలు పెడుతున్నాడు. ఓ పక్క పెరిగిన ధరల వల్ల ఎక్కడా ఖర్చులు తగ్గకుండా పెట్టామని.. అయితే దిగుబడి రాకపోవడంతో ఈ సంవత్సరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కేజీ గత సంవత్సరం 3 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం కేజీ నాలుగు రూపాయల 40 పైసలకు పెరిగిందని, అయితే దిగుబడి రాకపోవడమే సమస్యగా ఉందంటున్నారు. పాకల, ఊళ్లపాలెం, బింగినపల్లి గ్రామాల్లో ఎక్కువగా ఉప్పు కొటార్లపైనే జీవనం సాగిస్తుంటారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ సంవత్సరం ఉప్పు రైతు పరిస్థితి ధరలో ఉన్న దిగుబడి రాని పరిస్థితిగా మారి లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ఆదుకుంటే తప్ప ఈ అప్పుల ఊబిలో నుంచి బయటికి రాలేమని చెబుతున్నారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-టంగుటూరు



సుబ్బారెడ్డి

పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తూ గూడ్సు రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన టంగుటూరు రైల్వే స్టేషన్‌లో జరిగింది. అందిన వివరాల మేరకు.. జరుగుమల్లి గ్రామానికి చెందిన పులిమి సుబ్బారెడ్డి (69) శనివారం ఉదయం కావలి వెళ్లేందుకు టంగుటూరు రైల్వే స్టేషన్‌కు వచ్చారు. ఒకటో ప్లాట్‌ఫాం నుంచి రెండో ఫ్లాట్‌ఫాంకి వెళ్ళ డానికి పట్టాలు దాటే క్రమంలో గూడ్సు రైలు కదలటంతో రైలు చక్రాలు తగిలి కుడి చేయి భుజం వరకు తెగిపోయింది. దీంతో పులిమి సుబ్బారెడి సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఒం గోలు జీఆర్‌పి ఎస్ఐ కె.మధు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం వల్లూరు సమీపంలోని పొలాల్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై నాగమల్లేశ్వంరావు తెలిపారు. 50 సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తి 15 నుంచి 20 రోజుల క్రితం చనిపోయి ఒళ్లంతా కుళ్ళిపోయి గుర్తు పట్టలేని పరిస్థితుల్లో ఉందన్నారు. ఒంటిపై బ్రౌన్ రంగు కలిగి ఉన్న ఫుల్ హ్యాండ్ షర్ట్, నలుపు రంగు కాటన్ ప్యాంటు వేసుకొని ఉన్నాడని ఎస్ఐ తెలిపారు. మతుడిని గుర్తిస్తే 91211 02137 నెంబర్‌కు కాల్ చేయాల్సిందిగా ఎస్ఐ చెప్పారు.

ఉపాధ్యాయురాలి మృతి బాధాకరం

ప్రజాశక్తి-టంగుటూరు

గురుకుల పాఠశాల పార్టు టైం టీచర్ వీరకుమారి మృతి పట్ల మంత్రి స్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గురుకులం పార్ట్ టైం టీచర్ వీరకుమారి పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని తెలిపారు. వీరకుమారి మృతి బాధాకరం అన్నారు. ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వీరకుమారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

ఖాజాబీకి పార్థసారథి నివాళి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

శీలంవారిపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ మృతి బాధాకరమని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. శనివారం ఖాజాబీ అనారోగ్యంతో మృతి చెందగా పార్థసారథి ఖాజాబీ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుమారులు షేక్.నాయబ్‌రసూల్, పాదుష, ఖజావలి, సత్తార్‌లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, మౌలాలి, ఉపసర్పంచ్ టి.బాబురావు, మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి, ఇరగని మాధవరావు, లింగం జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి

ప్రజాశక్తి-కొండపి : సర్కిల్ పరిధిలోని అసాంఘిక కార్యకలాలపై ఉక్కుపాదం మోపాలని కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్ సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ పరిధిలోని సిబ్బందికి డ్రిల్, గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సోమశేఖర్ సిబ్బంది యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వ్యాయామం చేస్తూ ఫిట్నెస్ కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్, మర్రిపూడి ఎస్సై రమేష్ బాబు, పొన్నలూరు ఎస్సై అనూక్, సర్కిల్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడు ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షునిగా కంభంపాటి ప్రశాంత్ మాదిగ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బలిగుల రూతు బాబు మాదిగను ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గూడూరు యోగేశ్వరరావు, కురిచేడు మండల ఎంఆర్పిఎస్ ఇన్చార్జి అధ్యక్షులు కంభంపాటి జోసెఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కంభంపాటి చిరు మాదిగ, కోట జాన్ వెస్లీ మాదిగ, కోట వెంకీ మాదిగ, నందిగం తిమోతి, మాతంగి మరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - బట్టిప్రోలు

పిఎంఈవై ఎన్టీఆర్ కాలనీలో పట్టాల మంజూరు చేసిన గృహ నిర్మాణాల లబ్ధిదారులకు గృహాలు నిర్మించుకునేదుకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు గృహ నిర్మాణ శాఖ పిడి వై వెంకటేశ్వరరావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. భట్టిప్రోలు పీఎంఈవై ఎన్టీఆర్ కాలనీలో శనివారం లబ్ధిదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ, పి మనోజ్ మాట్లాడుతూ కాలనీలో లబ్ధిదారులకు అవసరమైన రోడ్లు, నీరు సౌకర్యం కల్పించకుండా గృహాలు నిర్మాణం ఎలా చేపడతారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం పేదలకు నివేశస్థలాలు ఇచ్చి అక్కడ పిఎంవై పథకం ద్వారా లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కానీ పిఎంవై ఎన్టీఆర్ కాలనీలో (జగనన్న కాలనీ) పబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు కావలసిన మెటీరియల్ తోలుకునేందుకు అవసరమైన రోడ్లు, నీరు లేకుండా ఎలా సాధ్యమని, ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50వేలు ఇస్తామని చెబుతుందని అన్నారు. ఆ డబ్బులు మెటీరియల్ ఇంటి నిర్మాణం దగ్గరకు చేర్చుకోవడానికి కూడా సరిపోవని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైతే మోకాళ్ళ లోతు నీళ్ళు కాలనీలో ఉంటాయని, ఈ పరిస్థితుల మధ్య లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడం సాధ్యపడదని అన్నారు. కావున మరికొంత సమయం ఇచ్చి ముందుగా రోడ్లు, రక్షిత మంచినీరు, ఇతర మౌలిక వసతులను కల్పించాలని గృహ నిర్మాణ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కోరుతూ వినతిపత్రం అందజేశారు.



పిడికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పట్టణంలో మురుగునీటి సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి -రేపల్లె

స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద మున్సిపల్ సులబ్ కాంప్లెక్స్ మురుగు నీరు,సెప్టిక్ ట్యాంకులో కాకుండా డ్రైనేజీలో కలపటం వల్ల అపరిశుభ్రంగా మారి దుర్వాసన వెదజల్లుతుందని, ఈ సమస్య పరిష్కరించాలని సిఐటియు నాయకులు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం శనివారం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ బస్టాండ్ వద్ద మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం జరగక ముందు నుండే చుట్టుపక్కల వందలాది మంది ఆటో కార్మికులు ప్రయాణికులను ఎక్కించుకుంటూ జీవనం గడుపుతున్నారని అన్నారు. అనేక మంది వీధి వ్యాపారులు రోడ్డు చుట్టుపక్కల వ్యాపారాలు చేసుకుంటున్నారని అన్నారు. గత కొన్ని నెలల నుండి సులభ కాంప్లెక్స్ నుండి మురుగునీరు డ్రైనేజీలో కలపటం వల్ల డ్రైనేజీ పారుదల లేక బస్టాండ్ వద్ద నుండి రైల్వే గోడ వెంబటి ఉన్న డ్రైనేజీ చివరి వరకు విపరీతమైన దుర్వాసన వస్తుందని అన్నారు. వ్యర్థాలతో నిండిపోతుందని అన్నారు. దీనితో ఆటోలు నిలుపుకుంటున్న ఆటో డ్రైవర్లు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టుకోవాలని, బహిరంగ మల విసర్జన చేయవద్దు అంటూ అధికారులు చెబుతూ పట్టణ నడిబొడ్డున బస్టాండ్ సెంటర్లో సులబ్ కాంప్లెక్స్‌లో మల వ్యర్థాలు పారుదల లేని డ్రైనేజీలో కలపటం వల్ల అనేక మంది ఆరోగ్యం పాడవుతారని అన్నారు. కావున అధికారులు వెంటనే సమస్య పరిష్కారం చేయాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఎఇ శామ్యూల్‌కు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్, శానిటి ఇన్స్‌పెక్టర్‌కు ఫోన్ ద్వారా సమస్య తెలియజేయడంతో సానుకూలంగా స్పందించిన అధికారులు సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు. ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కె గాంధీ, బి నాగరాజు, పి విజయ్, సిఐటియు నాయకులు కె ఆశీర్వాదం పాల్గొన్నారు.



మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇంజనీరింగ్ కార్మికులా ఆందోళనలో భాగంగా నెహ్రూబొమ్మ వద్ద శనివారం నిరసన తెలిపారు. పట్టణంలో ఇంజనీరింగ్ (వాటర్, పార్కు, వెహికల్ డిపో మెకానికులు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్) కార్మికుల జీతాలు పెంచాలని, మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులకు తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డి ప్రభాకరరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ వర్కర్ల జీతాలు పెంచాలని కోరారు. ఆప్కాస్‌లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి తల్లికి వందనం వర్తింప చేయాలని కోరారు. సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ కార్మికులకు వర్తింప చేయాలని గత ప్రభుత్వంలో చేసిన 17 రోజుల సమ్మెకు సంబంధించిన జిఒలు విడుదలచేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, 12వ పిఆర్సి అమలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ నాయకులు ఎన్ రవి, కె రాఘవేంద్రరావు, శివ, యువరాజు, రవి, సిఐటియు నాయకులు డి శ్రీనివాసరావు, డి అగస్టిన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు మణిలాల్

జర్నలిస్టు కమలాకర్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి - చీరాల

నేటి సూర్య దినపత్రిక జిల్లా ఇంచార్జ్ కాటి కమలాకర్ తల్లి సీతమ్మ (70) శుక్రవారం పేరాల ఆనందపేటలోని వారి నివాసం వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసన సభ్యులు ఎంఎం కొండయ్య వారి స్వగృహానికి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుం సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్, పలువురు నాయకులు సీతమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, సంఘాల ప్రతినిధులు అక్కడికి చేరుకొని నివాళులు అర్పించారు.



సీతమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య



మాట్లాడుతున్న జడ్జి వెన్నెల

రాజీతో కేసులు పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌పిడి వెన్నెల కోరారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో రేపల్లె, చోడాయపాలెం, నగరం, నిజాంపట్నం, భట్టిప్రోలు, చెరుకుపల్లి, అడవులదీవి పోలీసు అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూలై 5న జరిగే లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా పరిష్కరించదగిన కేసులు సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు, న్యాయవాదులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో కక్షలు వీడి సామరస్య వాతావరణం ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. క్రిమినల్, సివిల్, ఫ్రీ లిటిగేషన్ కేసులతోపాటు బ్యాంకు లావాదేవీలు, భార్యా, భర్తల మధ్య వివాదాలు, బిఎస్ఎన్ఎల్, జాతీయ బ్యాంకుల్లో పెండింగు కేసులు 400 ఉండగా 70 కేసులు రాజీమార్గంలో పరిష్కారం చేసినట్లు తెలిపారు. రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు సమయం వృధా కాకుండా అప్పటికప్పుడే సత్వర న్యాయం, నష్ట పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. ఎక్కువ క్రిమినల్ కేసులు రాజీ చేయడం ద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని అన్నారు. సమావేశంలో జడ్జి వి దేవి సాయి శ్రావణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గీతా భార్గవి, డిఎస్పి ఎ శ్రీనివాసరావు, రూరల్ పట్టణ సిఐ మల్లికార్జునరావు, రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, భట్టిప్రోలు, అడవులదీవి, చోడాయిపాలెం పోలీసు స్టేషన్ల ఎస్ఐలు, ఎక్సైజ్ ఎస్ఐ రాజశ్రీ, నగరం ఎక్సైజ్ సిఐ ఎం శ్రీరాంప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరికపాటి వెంకటగిరిధర్, కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసరావు, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపికి సమస్యలు విన్నవిస్తున్న వైద్యులు

ఆయుష్ శాఖ సమస్యలపై వినతి

ప్రజాశక్తి - బాపట్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రజారోగ్యానికి విశేష సేవలు అందిస్తున్న ఆయుష్ శాఖలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపి, ఆయుష్ మంత్రిత్వ సలహా కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను ఏరియా వైద్యశాల సూపర్నెంట్ పి సిద్ధార్థ శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ ఆయుష్ శాఖలో తగినంత సిబ్బంది లేక సేవలకు అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలిపారు. సిబ్బంది కొరత నివారించాలని కోరారు. పార్ట్ టైం స్వీపర్లు ఉద్యోగ విరమణ వయస్సు 62ఏళ్ళకు పెంచాలని, ప్రతి ఆయుష్ డిస్పెన్సరీకి తగినంత స్థలాన్ని కేటాయించాలని కోరారు. వైద్యులకు డిడిఓ, ఎఫ్ఆర్ఎస్, సిఎల్ ఆమోదం తిరిగి ఇవ్వాలని కోరారు. అల్లోపతి వైద్యులతో సమానంగా సెలవులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కూరపాటి సత్యం రాజు, ఆయుర్వేద కాంపౌండర్స్ అసోసియేషన్ సభ్యులు రమేష్, పిటిఎస్ సుబ్బారావు పాల్గొన్నారు.



మార్కెట్ యార్డ్ పరిశీలిస్తున్న అధికారులు

30న పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -పంగులూరు

స్థానిక మార్కెట్ యార్డులో నల్లబర్లి పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించేందుకు ఈనెల 30న ఉదయం 9 గంటలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇన్చార్జి మంత్రి కొలుసు ప్రాథసారథి, శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు వస్తున్నట్లు వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి శనివారం తెలిపారు. ఇందు కోసం స్థానిక మార్కెట్ యార్డును శనివారం పరిశీలించారు. స్థానిక మార్కెట్ యార్డులో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని గత కొద్ది రోజులుగా ఈ ప్రాంత పొగాకు రైతులు కోరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఒక కేంద్రాన్ని కూడా ప్రారంభించకపోవడంతో ఈ ప్రాంతం రైతాంగం పంగులూరులో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తే రైతాంగానికి ఉపయోగంగా ఉంటుందని కోరుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు పంగులూరు ఎంపిక చేయడంతో సోమవారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రీ సర్వేకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాల రైతులకు సంబంధించి జాయింట్ ఎల్‌పిఎం ఉన్న రైతులు రీ సర్వేకు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దారు పి బ్రహ్మయ్య శనివారం తెలిపారు. సర్వే శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే దరఖాస్తు చేయించుకునే రైతులు రూ.50 చలానా చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈనెల 30వరకు వర్తిస్తుందని, ఆ తర్వాత రీ సర్వేకు రూ.550 చలానా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రైతులు గమనించి వెంటనే దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని అడుసుమల్లి, గర్నెపూడి, గొల్లపూడి, దేవరపల్లి గ్రామాల్లో భూముల రీ సర్వే పూర్తయిందని తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన రైతుల్లో ఎవరైనా జాయింట్ ఎల్‌పిఎం ఉన్న వారు రీ సర్వేకు దరఖాస్తు చేసుకోవడానికి చెప్పారు.

అడ్డగోలుగా భవన నిర్మాణం

ఒకసారి పడిపోయినా తాళ్ల సపోర్ట్‌తో కొనసాగింపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



అడ్డగోలుగా నిర్మాణం చేపట్టిన భవన సముదాయం పైఅంతస్తు

ప్రమాదం అని తెలిసి కూడా అక్రమ కట్టడాలు కొనసాగిస్తున్న వైనమిది. నగరంలోని లంబాడి డొంకలో ఒక కమర్షియల్ కంప్లెక్స్ కట్టడంపై ముందస్తు అనుమతులు లేకుండానే ప్రమాదస్థాయి లో మరో రెండంస్తులు నిర్మాణం చేపట్టారు. నిర్వాహకులు ఎటువంటి ముందస్తు భద్రతా జాగ్రత్తలు పాటించక పోవడంతో ఇటీవల నూతనంగా కట్టిన పైగోడ కూలి పోయింది. అదృష్టవశాత్తు నూతనంగా కడుతున్న గోడ భవనం లోపల పడటం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. అదే కట్టడం భవనం వెలుపల నిత్యం రద్దీగా వుండే లంబాడి డొంకవైపు పడి ఉంటే తీవ్ర ప్రాణ నష్టం వాటిల్లేది. నిర్వాహకులు ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండానే నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తుంది. నిర్మాణం చేపట్టే టప్పుడు కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని సమాచారం. ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన గోడ మరోసారి కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ భవ నాన్ని పరిశీలించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సచివాలయ ఉద్యోగులకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లాలోని ఒంగోలు నగరపాలక సంస్థతో పాటు వివిధ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన కౌన్సిలింగ్ కార్యక్రమం శనివారం స్థానిక జెడి శీలం భవన్‌లో జరిగింది. కౌన్సిలింగ్‌కు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న వార్డు, డివిజన్ సచివాలయ ఉద్యోగులు హాజరయ్యారు. రిక్వెస్ట్, ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో ఈ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఒంగోలు నగర కమిషనర్ కె వెంకటేశ్వరరావు కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలించారు.



కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్

కౌన్సిలింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యోగులకు వివరించారు.

మహా టీవీ కార్యాలయంపై దాడికి ఖండన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మీడియా కార్యాలయాలపై జరుగుతున్న దాడులను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. తెలంగాణ లో మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయం పై దాడి చేయడం సరికాదని, మీడియాలో ప్రసారమయ్యే వార్తలు, కథనాలపై అభ్యం తరాలు ఉంటే నిరసన తెలపాలని, ఇందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదని ఏపిడబ్ల్యుజెఎఫ్ ప్రకాశం జిల్లా అధ్య క్షులు షేక్ చిన్న కరిముల్లా, ప్రధాన కార్యదర్శి దాసరి సునీల్ తెలిపారు.

– తెలంగాణలో మహా న్యూస్ కార్యాలయంపై బిఆర్ఎస్ పార్టీ దాడిని ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపిఈజెయు) ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్ బాబు ఖండించారు.



మాట్లాడుతున్న అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎర్ర వెంకట్

మద్యపానం దుష్ఫలితాలపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎర్ర వెంకట్ ఆధ్వర్యంలో మద్యపాన వ్యసనం వల్ల దుష్ఫలితాలు.. దాని వల్ల సమాజంలో ఎదురయ్యే సమస్యలు.. వ్యసన విముక్తికి గల అవకాశాలపై శనివారం అవగాహన కల్పించారు. స్థానిక బలరాం కాలనీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమీర్ మాట్లాడుతూ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని, వ్యసనపరులను ఒంగోలులోని ప్రభుత్వ రిమ్స్ హస్పిటల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌లో చేర్పిస్తే.. వారి వ్యసన విముక్తికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో ఒంగోలు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎర్ర వెంకట్, ఒంగోలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. లీనా, ఎస్సైలు సిహెచ్.గీత, బి.అశోక్, పి.రవి, ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

'స్ట్రయిట్ కట్' వివాదంపై ఉమ్మడి సమావేశం

మత్స్యకారుల నుంచి అభిప్రాయాలు తీసుకున్న అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ సముద్రంలో కలిసే ప్రదేశంలోని సముద్ర ముఖద్వారం (సీ మౌత్) ఆక్రమణలకు గురైన నేపథ్యంలో ఈ విషయంపై అధికారులు, మత్స్యకారుల ఉమ్మడి కమిటీ సమావేశం శనివారం బాపట్ల మండలం దానవాయిపేటలో జరిగింది. బాపట్ల ఆర్‌డిఓ పి గ్లోరియా, తహశీల్దార్ సలీమా, డ్రైనేజ్ ఎస్ఇ మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. గతంలో స్ట్రయిట్‌కట్ కాలువ ఎలా వంపుతో ఉందో అలానే కాలువను పునరిద్దరించి ఇవ్వాలని మత్స్యకారులు కోరారు. కాలువలో సముద్రం ఒడ్డున ఉన్న బండరాళ్లను అక్కడి నుంచి తొలగించాలని కోరారు. సిఆర్‌జడ్ నిబంధనల ప్రకారం హద్దును గుర్తించి రాళ్లను అక్కడికి తరలించాలన్నారు. సమావేశం అనంతరం అధికారులు, మత్స్యకారులు మరోసారి స్ట్రయిట్‌కట్ కాలువ వద్దకు వెళ్లారు. అక్కడ పాత కాలువ హద్దులను అధికారులకు చూపారు. అప్పటికే అక్కడ ఉన్న బుర్ర వెంకట్రావ్ పాత కాలువ కనిపించకుండా పూర్తిగా పూడ్చే పనులు చేస్తున్న క్రమంలో సదరు పనులకు మత్స్యకారులు ఆపారు. ఈ సమావేశంలో వచ్చిన అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని అధికారులు చెప్పారు. వారం తరువాత మరో సమావేశం జరుపుతామని వెల్లడించారు.

గిద్దలూరు అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-గిద్దలూరు



సీఎంతో ముత్తుముల

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శని వారం ఉదయం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యంగా గిద్దలూరు పట్టణంలోని సగిలేరు వాగుపై రిటైనింగ్ వాల్, చెక్ డ్యామ్ నిర్మాణం, కంభం చెరువు మరమ్మతులు, మరియు కాలువల శుభ్రత కోసం నిధుల మంజూరును కోరారు. సాగునీటి సమస్యలు తీరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే వీటిపై చొరవ తీసుకొని తగిన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

తలుపులు తెరుచుకోని గ్రంథాలయం

ఇబ్బందులు పడుతున్న పాఠకులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొన్ని నెలల నుంచి శింగరాయ కొండలో శాఖ గ్రంథాలయం తలు పులు మూసే ఉన్నాయి. ప్రతిరోజూ గ్రంథాలయం తెరుస్తారని.. పాఠకులు ఎదురుచూస్తున్నప్పటికీ గ్రంథా లయం తలుపులు తీసే పరిస్థితి శింగరాయకొండలో కనిపించలేదు. ట్రంకురోడ్డు మీదే సెంటర్లో ఉన్నప్పు టికీ గ్రంథాలయ అధికారులు పట్టిం చుకోవడం లేదు. గ్రామపంచాయతీ అధి కారులు గ్రంథాలయ సెస్ పేరుతో ఇంటి పన్నులతో పాటు వసూలు చేస్తున్నారు. ప్రతి ఇంటి పన్నుతో ఈ వసూలు గ్రంథా లయం పేరుతో అధికారులు వసూలు చేసి.. గ్రంథాలయాలకు చెల్లిస్తున్నప్ప టికీ. శింగరాయకొండ మండల కేంద్రం లో ఉన్న ఈ



మూత వేసి ఉన్న గ్రంథాలయం

గ్రంథాలయం తలుపులు తీయకపోవటంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రంథా లయ వారోత్సవాలు కూడా ఇక్కడ జరగకపోవడం విశేషం. జిల్లా స్థాయి అధి కారులైన జోక్యం చేసుకొని గ్రంథాలయాన్ని తెరిపించాలని పాఠకులు కోరుతున్నారు.

తండ్రి చూపిన బాట భవితనందించింది..

'లక్ష్మీనారాయణ' 39 ఏళ్ల ఉపాధ్యాయ ప్రస్థానం..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉపాధ్యాయునిగా వేలాది మంది విద్యార్థుల భవితను తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారు చింతలపాటి లక్ష్మీనారాయణ. నాలుగు దశాబ్దాలు ఉపాధ్యాయునిగా తన అనుభవంలో అన్ని అవరోధాలను దాటుకుని ముందుకు సాగిన ఆచార్యులు ' చింతలపాటి లక్ష్మీనారాయణ'. తల్లిదండ్రులకు విధేయుడుగా, తండ్రిగా కుటుంబ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించారు. ఉపాధ్యాయునిగా వేలాది మంది విద్యార్థుల భవితను తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం ఒంగోలులోని పీవీఆర్ బాయ్స్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయనపై ప్రత్యేక కథనం..



'లక్ష్మీనారాయణ'

చింతలపాటి లక్ష్మీనారాయణ 1963 అక్టోబర్ 5న గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం, మాదినపాడు గ్రామంలో ఆంజనేయులు, సుగుణావతిలకు పెద్ద కుమారుడిగా జన్మించారు. లక్ష్మీనారాయణ జన్మించిన రోజు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం అవడం యాదృచ్ఛికం. ఈయనకు ఇద్దరు చెల్లెళ్ళు, ఒక తమ్ముడు ఉన్నారు. పెద్ద చెల్లెలు సరోజినీదేవి హైదరాబాద్‌లో, చిన్న చెల్లెలు పద్మావతి గణపవరంలో స్థిరపడ్డారు. తమ్ముడు డాక్టర్ శ్రీనివాస్ రథం ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. విశాఖపట్నంలో స్థిరపడ్డారు.

తండ్రి పాఠశాలలోనే..

ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం వారి స్వగ్రామం సత్తెనపల్లి తాలుకా తక్కెళ్లపాడు గ్రామంలో కోటిలింగం మాస్టర్ చేతులమీదుగా ఆరవ యేట అక్షరాభ్యాసం జరిగింది. ఈయన తండ్రి వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు, ఈయన మూడవ తరగతి చదివే రోజుల్లో వాళ్ళ నాన్న వద్దనే చదువు కోవడం విశేషం. పదోతరగతి పూర్తికాగానే ఈయన ఏపిఆర్జెసి ఎంట్రెన్స్ రాశారు. నాగార్జునసాగర్‌లో ఇంటర్మీడియట్‌కి సిఇసి గ్రూప్ సీటు సాధించారు. అప్పటికే గుంటూరు హిందూ కాలేజీ బైపిసిలో చేరిన ఈయన తండ్రి సూచనతో ఏపిఆర్జెసి నాగార్జున సాగర్‌లో చేరారు. ఇక్కడ పాఠశాల మాజీ కమిషనర్ వాడరేవు చినవీరభద్రుడు, బావమరిది వరుస అయిన ఐఏఎస్ అధికారి సిహెచ్.రాజశేఖర్ ఈయన సహచరులు. కాలేజీ చదువులో చిన్నవీరభద్రుడుకు ఈయన పోటీ ఉండేది. అనంతరం బికామ్‌లో చేరుటకు ఎంట్రెన్స్ పరీక్ష రాయగా ప్రతిష్ఠాత్మక సిల్వర్ జూబిలీ కళాశాల కర్నూల్ లో సీటు దొరికినది. ఈ ఎంట్రెన్స్ పరీక్షలో ఆంధ్ర యూనివర్సిటీ స్థాయిలో ఎనిమిదో ర్యాంక్ సాధించారు. ఈ కాలేజీలో ఆయన సొంత పత్రిక చైతన్య పేరుతో నడిపారు. అప్పట్లో అది ఒక సంచలనం. తదుపరి టీటీసీ విశాఖ జిల్లా భీమిలిలో, బిఇడి సిఆర్. రెడ్డి కళాశాలలో పూర్తి చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో చేరాక ఎంఎ ఇంగ్లీష్ కాకతీయ యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఈయన 1985 మే 12న విజయలక్ష్మిని వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమా రుడు కృష్ణచైతన్య, కుమార్తె హరిప్రియ ఉన్నారు.

ఉద్యోగ బాధ్యతలు..

విద్యాభ్యాసము పూర్తయిన తరువాత 1984, 1985 లలో కొంత కాలం విజయవాడ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో, మరికొంత కాలం పాత గుంటూరు యాదవ హైస్కూల్‌లో, మరి కొంత కాలం ఖమ్మం జిల్లా పరిషత్ పరిధి లోని కూనవరం మండలంలో పని చేశారు. చివరగా 2012 జులై 20న ప్రస్తుత పీవీఆర్ బాయ్స్ హైస్కూల్‌కు బదిలీ కాబడి.. జూన్ 30 న సోమవారం నాడు ఉద్యోగ విరమణ గావించనున్నారు.

ఉపాధ్యాయ ఉద్యమంలో..

యుటీఎఫ్‌లో గౌరవ అధ్యక్షునిగా, జనరల్ సెక్రటరీగా మరియు డిస్ట్రిక్ట్ కౌన్సెలర్‌గా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో, యుటీఎఫ్ భవన నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించారు.

అవార్డులు - రివార్డులు..

ఆయన అందించిన వివిధ సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక అక్కినేని అవార్డు, ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్‌గా రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు వచ్చాయి. జన్మభూమి కాన్వెస్ట్ పోటీలలో బెస్ట్ ఆరేటర్ అవార్డు సాధించారు.

పొగాకు మొత్తం కొనుగోలు చేస్తాం..: ఏవో

ప్రజాశక్తి - పర్చూరు

పొగాకు సాగు చేసిన ప్రతి రైతు పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తారని వ్యవసాయ అధికారి కె భాస్కర రావు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఏపి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి రైతులు పొగాకు తీసుకొచ్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. పొగాకు పంట సాగు చేసిన రైతులు పొగాకు అమ్ముకోవడానికి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి చెప్పారు. రైతులు గతంలో ఏ గ్రామంలో మండి దగ్గర ఫొటో దిగారో ఆ గ్రామంలోని రైతు సేవ కేంద్రంకు వెళ్లి ఎక్కడైనా సాగు చేసిన భూమి వివరాలు విఏఏ లకు ఇచ్చి ఎపి ఐఎంఎస్ యాప్ నందు నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. నమోదుకు అదే రైతును మండి దగ్గర ఉంచి విఏఏలు ఫొటో తీసి నమోదును పూర్తి చేస్తారని తెలిపారు. తర్వాత సిఎం యాప్ నందు రైతు వివరాలు ఆధార్ ఓటిపి లేదా వేలిముద్ర ద్వారా నమోదు చేసి రైతు ఫొటో తీసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే రైతు మొబైల్‌కు రిజిస్ట్రేషన్ వివరాలు మెసేజ్ ద్వారా అందుతాయని అన్నారు. ఇప్పటివరకు సీఎం యాప్ నందు నమోదైన రిజిస్ట్రేషన్ల సంఖ్య వివరాలు తెలిపారు. మార్టూరు మండలంలో 598, యద్దనపూడిలో 1290, పర్చూరులో 2292, కారంచేడులో 1043, చిన్నగంజా 273, ఇంకొల్లు 1438 కలిపి నియోజకవర్గంలో 5496 రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలపారు. జిల్లాలో 9186 మందిని రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 44 మంది రైతుల పొగాకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. పై ఆకు రూ.12వేలు, మధ్య ఆకు రూ.9వేలు, కింద ఆకు రూ.6వేల చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. పొగాకులో 20 శాతం లోపల తేమ ఉండేలా తీసుకురావాలను రైతులకు సూచించారు.


మాట్లాడుతున్న పర్చూరు ఎఒ భాస్కరరావు

ముఖ ఆధారిత హాజరుతో రేషన్ పంపిణీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

జూలై 1 నుండి అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులు అందరికీ ముఖ ఆధారిత హాజరు ద్వారా (ఎస్ఎఫ్ఎస్) మాత్రమే రేషన్, పౌష్టిక ఆహార పిండి, పాలు, కోడిగుడ్లు తదితర వస్తువులు పంపిణీ జరుగుతుందని సిడిపిఓ జి సులోచన రాణి శనివారం తెలిపారు. లబ్ధిదారులు అందరికీ ఆధార్ ఉండేలా అంగన్‌వాడీ కార్యకర్తలు చూడాలని సూచించారు. ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగకుండా అంగన్వాడీల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా ఈ విధానం అమలుపర్చనున్నట్లు తెలిపారు.


మాట్లాడుతున్న సిడిపిఓ. జి సులోచన రాణి


రికార్డులు పరిశీలిస్తున్న ఐసిడిఎస్ పిడి రాధా మాధవి

నాణ్యమైన ఆహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - కారంచేడు

మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ రాధా మాధవి కారంచేడు 12వ అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం సందర్శించారు. కేంద్రంలోని పిల్లల హాజరుశాతం, రిజిస్టర్లు పరిశీలించారు. అక్కడున్న వసతుల గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడి కేంద్రం శుభ్రంగా ఉన్నదని చెప్పారు. అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ యాక్టివిటీస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం వడ్డిస్తున్నట్లు వివరించారు. అంగన్వాడి కేంద్రం అద్దె భవనంలో ఉన్నదని, అన్ని సౌకర్యాలు ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. కేంద్రంలో ఉన్న ప్రీస్కూల్ పిపి వన్ పిపి టు బుక్స్ పరిశీలించినారు. పిల్లల కార్యక్రమాలు పరిశీలించినారు. అంగన్వాడిల రికార్డులు అప్డేట్ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో కిచెన్, గార్డెన్ వేయాలని సూచించారు. మరింతగా అంగన్వాడీ కేంద్రాన్ని తీర్చిదిద్దుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సూపర్వైజర్ హిమబిందు, కార్యకర్త రాధ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ అద్దురి శ్రీనివాసరావు

చెత్త నుండి సంపద సృష్టి

ప్రజాశక్తి - కర్లపాలెం

గృహాల నుంచి స్వీకరించిన ఘన పదార్థాలను తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఎరువుగా తయారు చేస్తే ప్రతి పంచాయతీకి ఆదాయం వస్తుందని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని దమ్మన్నవారిపాలెం సంపద సృష్టి కేంద్రంలో ఘన పదార్థాల నిర్వహణపై కర్లపాలెం, బాపట్ల, పిట్టలవానిపాలెం మండలాల పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాల నుంచి సేకరించిన చెత్తను తడి, పొడిగా వేరు చేసి ఎరువుగా తయారు చేసి అమ్మి ఆదాయం పొందడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో కర్లపాలెం, బాపట్ల, పిట్టలవానిపాలెం ఎంపిడిఒలు శ్రీనివాసరావు, బాబూరావు, ఏలీషాబాబు, సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ, కర్లపాలెం ఈఓపిఆర్‌డి ఐనంపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిన్న సంఘాల సమావేశాలు నిర్వహించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో మండల సమైక్య కార్యదర్శి కట్ట జ్యోతి అధ్యక్షతన సమైక్య కార్యనిర్వాహక సమావేశం, విఓఏల సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా డిపిఎం యు సుబ్బారావు మాట్లాడుతూ చిన్న సంఘాలు, గ్రామ, మండల సమైక్య సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు నూరు శాతం హాజరు ఉండేలా నిర్వహించాలని సూచించారు. జీవనోపాదుల డిపిఎం రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. వాటిలో పిఎం సూర్యఘర్, షెడ్ నెట్, గడ్డి పెంపకం, కోళ్ల పెంపకం, గేదెలు, పిఎంఈజిపి, పిఎం ఎఫ్ఎంఈ పథకాలను గురించి వివరించారు. బ్యాంకు లింకేజ్ డిపిఎం అనంత లక్ష్మణాచారి మాట్లాడుతూ బ్యాంకు లింకేజ్ గురించి సంఘాల్లో ఉన్న పొదుపుల నుండి అప్పులు, శ్రీనిధి ఉన్నతి, అన్ని రకాల రుణాలు నూతనంగా అమలు జరుగుతున్న ఎంసిపి బయో మెట్రిక్ విధానం ద్వారా మాత్రమే ఇవ్వాలని తెలిపారు. శ్రీనిధి ఏజీఎం సతీష్ మాట్లాడుతూ మండలానికి ఈ ఏడాది రూ.11 కోట్ల రుణాలు పెట్టుకోవడానికి ఉందని, గతంలో రుణాలు తీసుకొని బకాయిలు ఉన్నవారు త్వరగా చెల్లించాలని తెలిపారు. ఉన్నతి ఎపిఎం కె ఫణి బాబు మాట్లాడుతూ ఉన్నతికి ఈ ఏడాది మండలానికి రూ.32 లక్షలు ప్రస్తుతానికి ఎస్సీ, ఎస్టీలకు రుణాలు పెట్టడానికి అవకాశం ఉందని తెలిపారు. ఉన్నతి రుణాలు రికవరీలు, బకాయిలు ఉన్నాయని, త్వరగా వసూళ్లు చేయాలని తెలిపారు. స్థానిక ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మండలానికి సోలార్ నిమిత్తం 1500 మంది బిసి, ఓసి లబ్ధిదారులు, గేదెలు 500 మందికి, గడ్డి పెంపకం 500 మంది, రైతులు కోళ్ల యూనిట్లు 100, పిఎంఈజీపి 5, పిఎంఎఫ్ఎంఈ 10, ఎంఎస్ఎంఈ 130 యూనిట్లు టార్గెట్‌గా ఉందని, వీటన్నిటిని లక్ష్యాలుగా పెట్టుకొని కార్యచరణ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిసిలు డి హనోకు, పి నరేంద్ర, కె రజనీకుమారి, స్త్రీ నిధి మేనేజర్ పి అశోక్, అకౌంటెంట్ బి శిరీష, విఒ ప్రతినిధులు, విఒఎలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిపిఎం అనంత లక్ష్మణాచారి


మాదక ద్రవ్యాలపై ప్రతిజ్ఞ చేయిన్న సిఐ వెంకటేశ్వర్లు

మాదక ద్రవ్యాలు ప్రమాదకరం

ప్రజాశక్తి - అద్దంకి

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు పట్టణంలోని ఎన్టీఆర్ మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు కేర్ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆల్కహాల్, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు వ్యక్తులపైనే కాకుండా కుటుంబంపైన, సమాజంపైన తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. వాటిని సేవించడం వల్ల కలిగే నష్టాలు, పర్యవసానాలు వివరించారు. ఎక్సైజ్ సిఐ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆల్కహాల్, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు ప్రమాదకరమని అన్నారు. వాటిని నిలువరించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. 'డ్రగ్స్ తరిమేద్దాం. ఆరోగ్యకర సమాజం నిర్మిద్దాం' అనే నినాదాలు చేయించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు డి గంగాధర్, సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి పి వెంకట కిరణ్, డి యువ స్వరూప, కళాశాల ప్రిన్సిపాల్ రత్తయ్య పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. శిభిరంలో 186 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా వీరిలో 57 మందికి శుక్లంల ఆపరేషన్లు చేయాలని వైద్యులు నిర్ణయించారని, వీరిలో పది మంది పురుషులు, 47మంది స్త్రీలు ఉన్నారని రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ కాలేషావలి, డాక్టర్ బత్తుల వీరనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల చివరి శనివారం కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. పేదవాళ్లకు ఎంతో ఉపయోగంగా ఉందని అన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ పరిధిలో తమ క్లబ్‌లో ప్రతి నెల చివరి శనివారం ఇక్కడ కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెదకాకాని శంకర్ నేత్రాలయం వైద్యుల సహకారంతో నిర్వహించే వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ సుప్రియ కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్యాంప్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, రాయిని రామారావు, పోలిశెట్టి సీతారామయ్య, పోతిన ప్రసాద్, బివి రామారావు, గుర్రం ఆంజనేయులు, ఎం ఉమ్మయ్య, తాతపూడి శ్యాంబాబు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు


పలకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉచితంగా పలకలు, నోట్స్ పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పాత మాగులూరు హెచ్ఇ పాఠశాల, కొప్పరంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎవిఓపిఏ (ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పలకలు, చెక్ రూల్ నోట్ పుస్తకాలు ఉచితంగా శనివారం పంపిణీ చేశారు. అసోసియేషన్ ఏర్పడి ఇప్పటికి మూడేళ్లయిందని అసోసియేషన్ అధ్యక్షులు కొత్తూరి శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటి వరకు పల్నాడు జిల్లాలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, పలకలు అందజేశామని అన్నారు. బాపట్ల జిల్లాలో కూడా పలకలు, నోట్ పుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు దాతల సహాయం పేదల పిల్లల చదువులకు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ కొత్తమాసు వెంకటప్పయ్య, రమేష్, కె శ్రీనివాసరావు, వి అచ్యుతరావు, జివిఎస్ఆర్ శర్మ, అరవపల్లి సాయి, చల్లా శ్రీనివాసరావు, బత్తుల హరికృష్ణ, పాఠశాల హెచ్ఎం అలివేలు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

ప్రజాశక్తి - కారంచేడు

గ్రామాల్లో పంచాయతీ కార్మికులు చెత్త సేకరణ చేసేటప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరణ చేయాలని, ప్రజలు కూడా దీనికి సహకరించాలని ఎంపిడిఒ కె నేతాజీ చెప్పారు. మండలంలోని కారంచేడు పంచాయతీ నందు ఇంటింటికి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఒక్క ఇంటి యజమాని తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని శనివారం పాంప్లెట్లతో ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఎవరికి తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని, మంచినీటి ట్యాంకు క్లోరినేషన్ పరిశీలించారు. డిప్యూటీ ఎంపిడిఒ లింగిశెట్టి కృష్ణ, పంచాయతీ, సచివాలయ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ నేతాజి

వేమవరం బేవరేజస్ పైపులు తొలగింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని సూరేపల్లి పంచాయతీలోని వేమవరం సాగునీటి కాలువ ప్రక్కన ఏర్పాటు చేసిన ధరణి బేవరేజస్ కలుషిత నీరు సాగునీటి కాలువలోకి విడుదల చేస్తున్నారన్న రైతుల ఆందోళన మేరకు ప్రజాశక్తి దినపత్రికలో శుక్రవారం 'కలుషిత నీటితో పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షిక కథనానికి నీటిపారుదల శాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు ఇరిగేషన్ ఎఇ సువర్చల తన సిబ్బందితో కలిసి బేవరేజస్ కంపెనీని పరిశీలించారు. దానిలో నుండి విడుదలవుతున్న రసాయినక నీటిని సాగునీటి కాలువలోకి విడుదల చేయరాదని, నిర్వాహకులే దానిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. కెమెరాకు సాగునీటి కాలువలోకి విడుదల చేస్తున్నా రసాయన వ్యర్థ నీటి పైపును సిబ్బందితో పూర్తిగా తొలగించి దాని ద్వారా అన్ని మూసివేశారు. రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా మరోసారి రసాయనాలతో కూడిన నీటిని సాగునీటి కాలవలోకి విడుదల చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బేవరేజస్ కంపెనీ ప్రాంగణంలో అధిక స్థలం ఉన్నందున దానిలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా ప్రజాశక్తి కథనానికి అధికారులు స్పందించి సాగునీటి కాలువలోకి విడుదలవుతున్న 'రసాయన కలుషిత నీటి పైపులను తొలగించడం పట్ల ఆ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎఇ వెంట నీటిపారుదల శాఖ సిబ్బంది ఉన్నారు.



బేవరేజి నీటి పైపులు తొలగిస్తున్న సిబ్బంది



సభలో మాట్లాడుతున్న షేక్ మస్తాన్

ప్రతిభా మూర్తుల మధుర స్మృతులు

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వహించే ప్రతిభా మూర్తుల సభలో ఈనెల విశ్రాంత ఉద్యోగుల మిత్ర బృందం ఆర్థిక సౌజన్యంతో స్థానిక బంగ్లా రోడ్డులో చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సదన్‌లో శనివారం సభ నిర్వహించారు. సభకు విశ్రాంత ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు షేక్ మస్తాన్ మాస్టర్ అధ్యక్షత వహించారు. సభలో విశ్రాంత ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కోట అంజమ్మ సినీనటి, నిర్మాత, దర్శకురాలు విజయనిర్మల సినీ జీవిత విశేషాలు వివరించారు. విజయనిర్మల 1953లో బాల నటిగా అరంగేట్రం చేసి తన 56ఏళ్ల సినీ జీవితంలో 200పైగా చిత్రాల్లో నటించారని, 44 సినిమాలకు దర్శకత్వం చేశారని, 20 చిత్రాలు స్వంత బ్యానర్‌పై నిర్మించారని, కృష్ణ, విజయనిర్మల జంటగా 47 చిత్రాల్లో నటించారని, ఇలాంటి అరుదైన విజయాలతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో విజయనిర్మల స్థానం దక్కించుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రఘుపతి వెంకయ్య అవార్డుతో గౌరవించిదని తెలిపారు. అటువంటి ప్రతిభామూర్తి విజయనిర్మలకు కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం ఇస్తే బాగుండేదని పేర్కొన్నారు. సభలో కుందుర్తి సీతారామ శాస్త్రి సుయోధుని మనో వేదన ఏకపాత్ర కార్యక్రమం ప్రదర్శించారు. ఈ సభలో పిసిహెచ్ కోటయ్య, బత్తుల అంజయ్య, అద్దంకి లేవి ప్రసాద్, ఆర్‌వి రాఘవరావు, చప్పిడి వీరయ్య, ఆర్టిస్ట్ బాలు, వారణాసి రఘురామశర్మ, అన్నమనేని వెంకట్రావు, చెన్నుపాటి రామాంజనేయులు, పెండ్యాల అంకయ్య, డాక్టర్ ఉబ్బా దేవపాలన, శరబారెడ్డి, హనుమయ్య, అమరా వెంకటేశ్వర్లు, నిమ్మరాజు నాగేశ్వరరావు, ఐయస్టి సాయి, లక్కరాజు శ్రీనివాసరావు, విశ్వమోహన్ పాల్గొన్నారు.

బోధనపై ఇష్టంతోనే ఉపాధ్యాయ వృత్తి

ప్రజాశక్తి - అద్దంకి



ఎంఇఒ బూదాటి సుధాకరరావు దంపతులు

చదవడం అంటే ఇష్టం, చదివిన దానిని పదిమందికి చెప్పటం మరింత ఇష్టం. ఆ ఇష్టమే నన్ను ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చేలా చేసిందని ఎంఈఓ బూదాటి సుధాకరరావు అన్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో 38 ఏళ్లపాటు సంతృప్తికరంగా పనిచేసినట్లు చెప్పారు. స్వతహాగా గణితం పట్ల ఆసక్తి ఉన్న తనకు తన విద్యార్థులను గణితం వైపు మళ్ళించడంలో ఎక్కువ ఆసక్తి చూపానని అన్నారు. తద్వారా ఇతర సబ్జెక్టుల్లోనూ విద్యార్థులు మెరుగయ్యారని తన పూర్వ విద్యార్థులను గుర్తు చేసుకుని చెప్పారు. ప్రాథమిక విద్య నుండి జూనియర్ కాలేజీ వరకు అద్దంకిలో చదువుకున్న తాను డిగ్రీ చీరాల విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల్లో పూర్తి చేసినట్లు తెలిపారు. బిఇడి మచిలీపట్నం ఎజి కాలేజీలో చదివినట్లు చెప్పారు. 1987 నవంబర్లో ప్రారంభమైన తన ఉద్యోగ జీవితం నేడు విరమించడం అన్నది ఉపాధ్యాయ ఉద్యోగానికి తప్ప ఉపాధ్యాయ వృత్తికి కాదని అన్నారు. దేనువకొండలో స్కూల్ అసిస్టెంట్‌గా ప్రారంభమైన ఉద్యోగ జీవితం ఎంఇఒ స్థాయికి ఎదిగి ఉద్యోగ విరమణ చేయటం కొంత సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. 38ఏళ్ల ఉద్యోగ జీవితంలో దేనువకొండ, వైదన, అద్దంకి, ఏల్చూరు, కాకానిపాలెం, ధర్మవరం తదితర గ్రామాల్లోని పాఠశాలల ద్వారా విద్యా రంగంలో సేవలు అందించినట్లు చెప్పారు. 2005లో ఎంఈఓగా బాధ్యతలు చేపట్టినప్పటికీ విద్యాబోధనపై ఉన్న ఆసక్తితో కేవలం రెండు నెలలు మాత్రమే ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించి తిరిగి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టినట్లు చెప్పారు. తన దగ్గర చదువుకున్న విద్యార్థులు నేడు ఉద్యోగులుగా తనతో కలిసి పనిచేయటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తన పూర్వ విద్యార్థులు వివిధ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇవన్నీ చూసినప్పుడు తన వృత్తికి తాను న్యాయం చేశానని సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఉద్యోగ రీత్యా ఎంఈఓగా ఉన్నప్పటికీ నేటికీ పాఠశాలల సందర్శనకు వెళ్ళినప్పుడు తరగతి గదిలో పాఠాలు బోధించడం, పిల్లలను సుతిమెత్తంగా హెచ్చరించి వారిని క్రమపద్ధతిలో పెట్టడం చేస్తూనే ఉంటానని అన్నారు.

నకిలీ విత్తన విక్రయాలపై కఠిన చర్యలు



మాట్లాడుతున్న ఎడిఎ వి రమేష్‌బాబు

ప్రజాశక్తి - నగరం

నకిలీ విత్తనాల విక్రయాలు నియంత్రించేందుకు వ్యవసాయ అధికారులు కఠిన చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ అధికారి వేమూరి రమేష్ బాబు పేర్కొన్నారు. విత్తన దుకాణాల్లో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాల నమూనాలు సేకరించి నాణ్యత నిర్ధారణ కోసం పరీక్షా కేంద్రాలకు పంపినట్లు తెలిపారు. అనుమతులు లేని డీలర్లు లేదా నకిలీ విత్తనాలు విక్రయించేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా లైసెన్సు కలిగిన డీలర్లను ఎంచుకోవాలని, విత్తనాలు కొనుగోలు సమయంలో బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లును భద్రంగా ఉంచుకోవడం వల్ల భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు సాక్ష్యంగా ఉపయోగపడుతుందని తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఒ కె నాగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఎరువులు, పురుగు మందులు, విత్తనం వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్‌లు కలిగి ఉండాలని వ్యవసాయ అధికారి ఎన్ మేరమ్మ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఎరువులు, పురుగు మందులు, విత్తన వ్యాపారుల సమావేశం శనివారం నిర్వహించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైసెన్స్ కలిగిన వ్యాపాలు అందరూ ఏప్రిల్ నెలలో తమ స్టాక్ రిజిస్టరు, బిల్లు పుస్తకాలను వ్యవసాయ అధికారి చేత సర్టిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు సంబంధించిన వ్యాపారులు పాల్గొన్నారు.



విత్తన వ్యాపారులతో మాట్లాడుతున్న ఎఒ మేరమ్మ

వేగంగా పొగాకు కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రంను నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్ల రాజమోహనరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. పొగాకు కొనుగోలు మొదలుపెట్టి చాలాకాలమైందని అన్నారు. జూన్ 10న లాంఛనంగా ప్రారంభించారు. నెమ్మదిగా కొనుగోళ్లు సాగుతున్నాయని తెలిపారు. రైతుల వద్ద పొగాకు చాలా వుందని, రైతులకు కష్టాలు ఎక్కువ అవుతాయని, అప్పులు, వడ్డీలే కాకుండా పొగాకు చెడిపోతుందని అన్నారు. ఆలస్యమైతే బరువు తగ్గుతుందని తెలిపారు. ఈ విధంగా కొనుగోలు జరిగితే ఇంకా మూడు నెలలు పడుతుందని, ఎక్కువ మంది రైతులు పొగాకు బేళ్ళు తెచ్చుకోవటానికి అనుమతించాలని సూచించారు. ముందు రోజునే వాట్సాప్ మెసేజ్ ద్వారా రైతుకు తెలియజేయాలని, బయ్యర్ కొద్ది సమయంలోనే 300 బేళ్ళు కొనగలిగాడని, ఎక్కువ పొగాకును త్వరగా కొనాలని, కొనుగోళ్ల వేగం పెంచాలని కోరారు. తేమ శాతం ఉందని తిరస్కరిస్తున్నారని, తేమ పరిమితులు సవరించాలని కోరారు. కొనుగోలు కేంద్రాలు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని, పెదనందిపాడు, ఇంకొల్లు కొనుగోలు కేంద్రాలను పెట్టాలని కోరారు. జిల్లా సరిహద్దులు అడ్డంకిగా వుండరాదని పర్చూరుకు పక్కనే వున్న గ్రామాల రైతులను గుంటూరు పొమ్మనకుండా కంప్యూటర్ సహాయంతో వివరాలు సేకరించి దగ్గరలో అమ్ముకునే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోడౌన్లు అందుబాటులో లేకపోతే కొనుగోలు కేంద్రం పెట్టి కొనాలని, కొన్న పొగాకును దగ్గర వున్న గోదాములకు తరలించాలని, రవాణా ఖర్చులు కొంచెమైన త్వరగా పొగాకును కొనవచ్చని కోరారు. పొగాకు కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు వెంటనే రావటం లేదని, ఆలస్యం లేకుండా రైతులకు డబ్బులు వచ్చేలా చూడాలని కోరారు.



పోలింగ్ కేంద్రాలు పరిశీలిస్తున్న తహశీల్దారు బ్రాహ్మయ్య

సౌకర్యవంతంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - పర్చూరు

ఓటర్లకు ఇబ్బంది లేకుండా, సౌకర్య వంతంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దారు పి బ్రహ్మయ్య తెలిపారు. ఉప్పుటూరు, పర్చూరులోని పోలింగ్ కేంద్రాలను ఆయన శనివారం పరిశీలించారు. ఏదైనా పోలింగ్ కేంద్రంలో 1200 లేదా కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే ఓటర్లకు సౌకర్యంగా ఉండేటట్లు మరొక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి నివేదిక తయారు చేసి పంపిస్తామని చెప్పారు. ఉప్పుటూరులోని పోలింగ్ కేంద్రాలు 129, 138, 139, పర్చూరులోని 135వ నెంబర్ గల కేంద్రాలను పరిశీలించారు. తహశీల్దారు వెంట ఎన్నికల డిటి మాధవిలత, రెవెన్యూ అధికారులు వై శ్రీనివాసరావు, గోవిందరెడ్డి, పి నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మస్తానరావు, బిఎల్ఒలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హౌసింగ్ డిఇ బి సీతారామయ్యా

పెంచిన గృహ నిర్మాణ సొమ్ము సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీలకు అదనంగా పెంచిన సొమ్ము సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ప్రాజెక్టు డైరెక్టర్ వి వెంకటేశ్వరరావు సూచించారు. పిఎంఈవై ఎన్టీఆర్ కాలనీలో గృహ నిర్మాణాల లబ్ధిదారులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. సదస్సుకు గృహ నిర్మాణ శాఖ డిఈ సీతారామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రభుత్వం గృహ నిర్మాణాలు చేపట్టే ఎస్సీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.70 వేల చొప్పున అదనంగా పెంచినట్లు తెలిపారు. దీంతో ఎస్సీలకు రూ.2.30లక్షలు, ఎస్టీలకు రూ.2.50లక్షల చొప్పున బిల్లులు జమవుతాయని అన్నారు. గృహాలు నిర్మించుకున్న వారికి బిల్లులు సకాలంలో జమ్మోతాయని తెలిపారు. గృహ నిర్మాణం స్లాబ్ పూర్తి చేసుకోగానే బిల్లులు మొత్తం అందించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు గృహాలు నిర్మించుకుంటేనే రహదారులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అప్పటివరకు నిర్మాణాలకు అవసరమైన అప్రోచ్ రోడ్డు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. లబ్ధిదారులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధారా రవి కిరణ్మయి, టిడిపి నాయకులు తూనుగుంట్ల సాయిబాబా, విఆర్ఒ కాళీ కృష్ణ, గృహ నిర్మాణ ఎఇ సౌమ్య రేవతి పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించుటకు కార్యాలయం నందు బి కౌంటరు పనిచేస్తుందని ఎఇ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. ఈ అవకాశం విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకుని తమ విద్యుత్ బిల్లులు చెల్లించుకోవాలని కోరారు. అద్దంకి, మార్టూరు రెవెన్యూ కార్యాలయంలో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

స్కూల్ బస్సులకు

ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి

డీటీవో పరంధామరెడ్డి



డీటీవో పరంధామరెడ్డి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వేసవి సెలవులు ముగిం చుకొని స్కూళ్లు, కళాశాలలు పున్ణ ప్రారంభం అయిన సందర్భంగా స్కూల్ బస్సులన్నీ తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టి ఫికెట్ కలిగి ఉండాలని సంబం ధిత విద్యాసంస్థలను జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామరెడ్డి కోరారు. స్కూలు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్కూలు పిల్లల విషయంలో అశ్రద్ధ తగదని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేయించుకోని వారు ఎవరైనా ఉంటే తక్షణమే మరమ్మత్తులు పూర్తి చేయించుకొని ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. తగిన డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని డ్రైవర్లుగా నియమించవద్దని, డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అర్హులైన డ్రైవర్లను మాత్రమే బస్సులను నడిపేందుకు అనుమతించాలని విద్యా సంస్థల యజమానులను డి.టి.ఓ కోరారు. డ్రైవర్లు మద్యం సేవించి గానీ, సెల్‌ఫోన్ నడుపుతూ గానీ వాహనాలను నడపవద్దని అలా చెయ్యడం అత్యంత ప్రమాదకరమని డ్రైవర్లకు డి.టి.ఓ సూచించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ తమ తనిఖీలలో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను కలసిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లాలోని పారిశ్రామిక పార్కులలో ఖాళీగా ఉన్న ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్న పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు సమీపంలోని గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్, గిద్దలూరు ఇండస్ట్రియల్ పార్కు, రాగమక్కపల్లి, మార్కొండాపురం, చందలూరులోని ఎంఎస్ఎంఈ పార్కులలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఖాళీ ప్లాట్లు అందుబాటులో ఉన్నట్లు ప్రకటించారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- సీనియర్ వ్యాపారి వేమూరి శ్రీనివాసులు డిమాండ్
- షాపులు మూసివేసి వ్యాపారుల బంద్



నిరసన తెలుపుతున్న బంగారు వ్యాపారులు

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ది గోల్డ్, సిల్వర్, డైమండ్స్ మర్చంట్ అసోసియేషన్ ఛైర్మన్ తాతా ప్రసాద్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీనియర్ బంగారు వ్యాపారి వేమూరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఛైర్మన్‌పై దాడికి నిరసనగా శనివారం ఒంగోలు గాంధీ రోడ్డులోని బంగారు షాపులను మూసివేసి వ్యాపారులు బంద్ పాటించారు. ఈ సందర్భంగా వేమూరి శ్రీనివాసులు మాట్లాడుతూ గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఛైర్మన్ తాతా ప్రసాద్ షాపుపై కొల్లిపల్లి సురేష్‌బాబు, ఆయన కుమారుడు హనీష్, కొప్పురావూరి హరి ప్రసాద్, కొప్పురావూరి భరత్, వేముల తిరుమల దౌర్జన్యం చేసి దుర్భాలాషడారన్నారు. ఛైర్మన్ పదవి ముగియటానికి అక్టోబర్ వరకు గడువు ఉన్నా పదే పదే దిగిపోవాలంటూ దాడులు చేయటం దుర్భాషలాడటం సరికాదన్నారు. ఈ విషయమై ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. బంగారు వ్యాపారస్తులపై జరుగుతున్న దాడులను నుండి కాపాడుకోవడం, సంస్థలను రక్షించుకోవడం కోసం అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఏదైనా సమస్య ఉంటే అసోసియేషన్ వద్ద కూర్చొని చర్చించుకోవాలి తప్ప ఇలా షాపులపైకి వెళ్ళి దాడులు చేయటం సరైన చర్యకాదన్నారు. మరొక షాపుపై దాడి జరగకుండా ఉండేందుకు బంద్‌ను చేపట్టామన్నారు. పోలీసు అధికారులు కూడా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వ్యాపార సంస్థలపై దాడులు జరగకుండా చూడాలని కోరారు. అసోసియేషన్ విషయాలను రాజకీయం చేయవద్దని పలువురు బంగారు వ్యాపారులు కోరారు. బంద్ కార్యక్రమంలో గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఛైర్మన్ తాతా ప్రసాద్, బంగారు వ్యాపారి, డిప్యూటీ మేయర్ వేమూరు సూర్యనారాయణ(బుజ్జి), వేమూరి సాయి మహేష్, పేర్ల మణిదీప్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, బంగారు వ్యాపారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక నిఘా

- ఎస్‌పి దామోదర్
- తాళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు డ్రోన్ అందజేత



డ్రోన్ అందజేస్తున్న అనంతరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అధునాతన డ్రోన్ టెక్నాలజీ ద్వారా శాంతిభద్రతలు, నేరాల కట్టడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక నిఘా పెట్టి నట్లు ఎస్‌పి ఏఆర్.దామోదర్ తెలిపారు. తాళ్లూరు మండలం, విఠలాపురం కాలనీ చెందిన మారం అనంతరెడ్డి, వైకుంఠ రామాలయం దేవాలయ కమిటీ అందజేసిన డ్రోన్ కెమెరాను తాళ్లూరు పోలీస్ స్టేషన్‌కు అందజేశారు. పోలీస్ శాఖ పట్ల సామాజిక బాధ్యత, సేవా దక్పథాన్ని చూపుతూ, డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని, అంద జేసిన వ్యక్తులకు ఎస్‌పి అభినందనలు తెలియ జేశారు. ఎస్‌పి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోం దని, ఆధునిక పరికరాల సహాయంతో నేరాల నివారణకు చర్యలు ముమ్మరం చేస్తున్నామ న్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చైన్ స్నాచింగ్‌లు, ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలకు అనుకూలమైన శివారు ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలు వంటి ప్రదేశాలను ముందుగా గుర్తించి, అక్కడ డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్, వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నా మన్నారు. ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ మానిటరింగ్, సుదూర గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యక్తుల కదలికలపై నిఘా, మనుషులు వెళ్ళలేని ప్రదేశాల్లో నిఘా పెట్టేందుకు డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నట్లు ఎస్‌పి తెలిపారు.

వినతులు ఆలకించేనా.?



పాలకపక్ష ఎమ్మెల్యేలు అవకాశం దొరికినప్పుడల్లా సిఎం చంద్రబాబును కలుస్తున్నారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం విన్నపాలు చేస్తున్నారు. నిధుల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాది పాలన ముగిసింది. ఏం చేశామని జనానికి చెప్పడానికి పెద్దగా ఏమీ కనిపించడం లేదు. స్థానికంగా ఇది చేశామని గట్టిగా చెప్పే పరిస్థితి లేదు. ఉపన్యాసాలు చెబుతున్నారు. అందులో రాజకీయంగా విమర్శలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. తామేమి చేశామనే అంశం చాలా స్వల్పంగా ఉంది. ఎందుకంటే ఏడాదిలో హామీల అమలు పైస్థాయి నుంచి నియోజకవర్గాల వరకూ చాలా తక్కువగానే ఉంది. కీలకమైన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. జనానికి ఏం చెప్పాలో కూడా తెలియక ఎమ్మెల్యేలు తికమకపడుతున్నారు. మొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సిఎం చంద్రబాబును కలిసి పట్టణంలో తాగునీరు, పోతురాజు కాలువ, టిడ్కో ఇళ్లు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయారు. నిధులు కావాలని కోరారు. తాజాగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి కూడా సిఎం చంద్రబాబును కలిసి పలు సమస్యలపై విన్నపించారు. తాగునీరు, సాగునీటి సమస్యలతో వినతిపత్రం అందించారు. అంతకుముందు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కూడా సిఎం చంద్రబాబు దృష్టికి ట్రిబుల్ ఐటీ కాలేజీ వంటి సమస్యలు ప్రస్తావించారు. ఇక యువ నేత లోకేష్‌ను కలిసి నియోజకవర్గాల్లో పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలపై మాట్లాడుతూనే ఉన్నారు. అందరి ఘోష ఇదే. నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కావాలి. తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, ఆసుపత్రులు, కనీస సౌకర్యాలు, గ్రామాలకు మధ్య రహదారుల అభివృద్ధి వంటి పనులకు నిధులు కోరుతున్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన వాటికి నిధులు అడుగుతున్నారు. వాటిని వినతి పత్రాల్లో పేర్కొని సిఎం చంద్రబాబుకు అందజేస్తున్నారు. ఆయన ఆలకిస్తున్నారు. నిధులు ఇస్తారా? లేదా? అన్నదే సంశయంగా మారింది. నియోజకవర్గాలకు ప్రత్యేక నిధులు కూడా కనిపించడం లేదు. ఇప్పుడు స్వర్ణాంధ్ర పి-4 ప్రాజెక్టులు వంటివి తెరపైకి వచ్చాయి. వాటిపైనే ఎక్కువ కేంద్రీకరించారు. ఎన్నికల్లో ఓటర్లకు ఇచ్చిన హామీలన్నీ పక్కదారి పట్టాయి. అవి ఎన్నికల వరకేనా? ఓట్లు కోసమేనా? అన్న చర్చ సాగుతోంది. ఏదేమైనా నియోజకవర్గాల్లో అనేక ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. వెలిగొండ అతీగతీ లేదు. నిర్వాసితులను వదిలేశారు. మార్కాపురం జిల్లా ప్రశ్నార్ధకంగా మారింది. జిల్లా డెయిరీ, దొనకొండ, కనిగిరి పారిశ్రామిక వాడలు ఎండమావులుగా మారాయి. తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదు. ఇవన్నీ ఎమ్మెల్యేల పనితీరుపైనా ప్రభావం చూపుతున్నాయి. ప్రజల్లోనూ అసంతృప్తి మొదలుదశ వచ్చింది. సరిదిద్దుకోకుంటే రానున్న కాలంలో ఎంత చేసినా ప్రయోజనం నిష్ఫలంగానే ఉంటుందని గుర్తించాలి.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు పి-4 జపం చేస్తోంది. సంపన్నులను పెట్టుబడులు పెట్టాలని సిఎం చంద్రబాబు పదేపదే కోరుతున్నారు. ఇది పైస్థాయిలో వ్యూహం. ఇక జిల్లాల్లో పి-4 ఫార్ములా ఎలా ఉందంటే సంపన్నులు పేదలను ఉద్ధరించాలి. పేదలను ఆదుకోవాలి. కుటుంబాలకు భరోసా కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలతో పాటు జిల్లాలో వివిధ రంగాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, సంపన్నులు పేదలకు అండగా ఉండాలి. అంటే వారికి ఏదో రూపంలో ఎంతో కొంత ఆర్ధిక సాయం చేయాలి. ఇదే ఇప్పుడు ప్రధాన పిలుపు. ఇప్పటికే పేదరికంలో ఉన్న 74 వేల కుటుంబాలను గుర్తించారు. వీరిని పి-4 ఫార్ములాతో మెరుగైన జీవితం వైపు తీసుకుపోవాలి. ఇదే ప్రభుత్వం ఎజెండా. గ్రానైట్ రంగంపై ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ ఫార్ములాకు ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదు. సంపన్నులు ఎవరూ ముందుకు రావడం లేదు. పేదలను ఆదుకునే దిశగా వస్తారా? అంటే కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వమే సంన్నులపై పన్నులు వేసి వాటి ద్వారానే పేదలను అభివృద్ధి చేయాలి. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న అనేక దేశాల్లో చేపడుతున్న విధానం ఇదే.

ఉద్యోగులు ఎమ్మెల్యేల వద్దకు సిఫార్సుల కోసం పరుగులు తీస్తున్నారు. పలు శాఖల్లో బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు సచివాలయాల్లో బదిలీలు మొదలయ్యాయి. మున్సిపాల్టీల్లోనూ బదిలీలు జరుగుతున్నాయి. కౌన్సిలింగులు నిర్వహిస్తున్నారు. అందరూ పట్టణాలు, జిల్లా కేంద్రంలో ఉండాలనే భావిస్తున్నారు. దూరప్రాంతాలకు వెళ్లడానికి సంకోచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడానికి సిద్ధంగా లేరు. అందరూ పట్టణాలు, నియోజకవర్గ కేంద్రాలకు దగ్గరగా ఉంటే మారుమూల ప్రాంతాల్లో ఎవరు పనిచేస్తారు? అన్నదే ఇప్పుడు ప్రశ్నార్ధకంగా మారింది. ఏదో కారణంతో రాజకీయంగా సిఫార్సులు చేయించుకుంటున్నారు. నేతలతో ఎమ్మెల్యేల వద్దకు క్యూ కడుతున్నారు. దీంతో సర్దుబాటు చేయడం జిల్లా అధికారులకు సవాలుగా మారింది.

పొగాకు వేలంలో సంక్షోభం కొనసాగుతోంది. వేలం సజావుగా సాగడం లేదు. పోటీ లేదు. రోజూ రెండు వేల బేళ్లకు పైగా తిరస్కరిస్తున్నారు. 20 నుంచి 25 శాతం బేళ్లు కొనడం లేదు. ఏదో సాకుతో రైతులను తిప్పలు పెడుతున్నారు. వేలం ఆరంభం నుంచీ పోటీ పెంచాలని రైతులు కోరుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు వేలం కేంద్రాలకు వెళ్లి రైతులకు భరోసా ఇచ్చారు. ఆదుకుంటామని హామీలు ఇచ్చారు. ఇంతవరకూ చర్యలు లేవు. మార్చిలో వేలం ప్రారంభమైతే ఇప్పటికీ రైతులకు గిట్టుబాటు ధరల్లేవు. కల్పించే చర్యలూ ప్రభుత్వం నుంచి కనిపించడం లేదు.